# New Year Celebrations at AIIMS Bibinagar

## నవ్య పథంలో నడవాలి

**● పుష్పగుచ్ఛాలు వద్దు..శానిటైజర్‌తో శుభాకాంక్షలు తెలపండి**



నూతన సంవత్సరం సందర్భంగా బీబీనగర్ ఎయిమ్స్‌లో కేకు కోస్తున్న కలెక్టర్ అనితారామచంద్రన్

భువనగిరి, న్యూస్‌టుడే: కొవిడ్ కష్టాలు తొలగిపోవాలి.. ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలి.. జిల్లా నవ్య పథంలో పయనించాలని కలెక్టర్ అనితా రామచంద్రన్ ఆకాంక్షించారు. నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రీశుడి అనుగ్రహం.. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో అభివృద్ధి పనులు పూర్తిచేసి కొత్త ఆశయాలతో రాష్ట్రానికే తలమానికంగా నిలిచేలా కృషి చేస్తామన్నారు. నూతన వత్సరంలో ప్రతి ఒక్కరూ తమ ఆశయ సాధనలో ముందుకు సాగాలని, ఆనందోత్సవాలతో ఉండాలని ఆకాంక్షించారు. కొవిడ్ నిబంధనలు పాటిస్తూ వేడుకల్లో పాల్గొనాలని సూచించారు. శుభాకాంక్షలు

**News source:** Eenadu 01-01-2021